పల్లెలకు మహర్దశ

● ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి


నర్వలో బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మాగనూర్: సీఎం కేసీఆర్ పాలనలో పల్లెలకు మహర్దశ చేకూరిందని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మండల పరిధిలోని గురువాలింగంపల్లిలో పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు పల్లెలను పట్టించుకోలేదని చెత్తచెదారం పేరుకుపోయి రోగాల బారిన పడేవారని గుర్తుచేశారు. దీంతో గ్రామస్తుల కోరిక మేరకు ఇదే గురువలింగంపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుని రూ. కోటి 20లక్షలకు పైగా అభివృద్ధి పనులు చేయడంతోపాటు గ్రామం మీదుగా కర్ణాటక బోర్డర్ వరకు బీటీరోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేసి రావాణా కష్టాలు తీర్చామని గుర్తుచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజనసాగర్, జెడ్పీటీసీ వెంకటయ్య, సింగిల్‌విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ తిప్పయ్య, ఎంపీటీసీ ఎల్లారెడ్డి, ఎంపీడీఓ శశికళ, ఎంపీఓ జైపాల్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ విలోక్, పాల్గొన్నారు.

మండలంలోని నేరడుగోమ్ గ్రామానికి చెందిన వికలాంగురాలుకు వడ్డే మంజులకు రూ. 50వేల చెక్కును ఎమ్మెల్యే చిట్టెం చేతులమీదుగా గురువారం అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకటయ్య, ఎంపీటీసీ ఎల్లారెడ్డి, సీడీపీఓ సరోజిని మట్ట, లీగల్ అడ్వజర్ కమిటీ అధికారి కవిత, మహిపాల్‌రెడ్డి, సర్పంచ్ అశోక్‌గౌడ్, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి పెద్దపీట

నర్వ: బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం సింగిల్‌విండో చైర్మన్ రాయికోడ్ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన రైతుల రవాణ డబ్బుల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 138మంది రైతులకు అక్కడే రవాణా డబ్బులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల విండో పరిధిలో 1617మంది రైతులకు రూ. 19లక్షల40 వేల152 రూపాయలను సొసైటీ అందించడం అభినందనీయమన్నారు. అదేవిధంగా గురువారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జెండావిష్కరణ, అనంతరం పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన ప్రత్యేక వేదికపై వివిధ పార్టీలు, గ్రామాలనుంచి వచ్చినవారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు 32మంది కార్యకర్తలు బీఆర్‌ఎస్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు. ఆయా కార్యక్రమాల్లో డైరెక్టర్‌లు వివేకవర్ధన్‌రెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, పల్లెశేఖర్, మాజీ మార్కెట్ చైర్మన్ నర్సింహులుగౌడ్, మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ జయరాములుశెట్టి, విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మన్న, మండ్ల చిన్నయ్య, కిరణ్‌ప్రకాష్‌రెడ్డి, దండు అయ్యప్ప, గడ్డం నర్సింహులు, శంకర్, వెంకటేశ్వర్ రావు, హన్మంతురెడ్డి పాల్గొన్నారు.

క్లుప్తంగా

దివ్యాంగులకు బస్‌పాస్ మేళా..

మాగనూర్: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఈనెల 23న ఉమ్మడి మాగనూర్, కృష్ణా మండలాల దివ్యాంగులకు ప్రత్యేకంగా బస్‌పాస్ మేళాను నిర్వహిస్తున్నట్లు పాయింట్ కంట్రోలర్ ప్రభాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. బస్‌పాస్ పొందేందుకు సదరం సర్టిఫికెట్‌తో పాటు ఆధార్‌కార్డ్ జిరాక్స్, ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. బస్‌పాస్‌తో దివ్యాంగులకు ఏడాది పాటు ఆర్టీసీ బస్సుల్లో 50శాతం రాయితీతో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు. వివరాలకు 7382827884 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

అప్పంపల్లిని రెవెన్యూ గ్రామంగా గుర్తించాలి

మరికల్: మండలంలోని అప్పంపల్లిని రెవెన్యూ గ్రామంగా గుర్తించాలని కాంగ్రెస్ నాయకులు దండు శ్రీనివాస్‌రెడ్డి, భూనేడ్ వెంకట్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో అన్నారు. అప్పంపల్లికి చెందిన వ్యవసాయ భూములు మరికల్, ధన్వాడ, మందిపల్లి, కిష్టాపూర్, రాంకిష్టాయ్యపల్లి, పస్పుల, ఎలిగండ్ల గ్రామాల శివారులో ఉండటంతో ఎదైనా సమస్యవస్తే ఇబ్బందులు వస్తున్నాయన్నారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందించి వెంటనే తమ గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు.

పీడీఎస్‌యూ సభ్యత్వ నమోదు



మద్దూరు: మండలంలోని భూనీడ్, రెనివట్ల, మోమినాపూర్ గ్రామాల్లోని ఉన్నత పాఠశాలలో గురువారం పీడీఎస్‌యూ నాయకులు సభ్యత్వనమోదు నిర్వహించారు. అనంతరం పాఠశాల కమిటీలను ఏర్పాటుచేసి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ మేరకు పీడీఎస్‌యూ కార్యదర్శి శ్రీహరి మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం పీడీఎస్‌యూ మాత్రమేనన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మల్లేష్, విజయ్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గురుకుల విద్యార్థులు




ధన్వాడ: ఈ నెల 22నుంచి 24 వరకు వరంగల్‌లో జరిగే రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ అంతర్ జిల్లా అండర్ 17 రెజ్లింగ్ పోటీలకు మండలంలోని కొండాపూర్ గిరిజన గురుకుల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రాజారాం తెలిపారు. ఎంపికైన వారిలో సందీప్, రన్వీర్, శేషు, వీరేష్, రాజేష్ ఉన్నారన్నారు. వీరి ఎంపికపై వైస్‌ప్రిన్సిపల్ సురేష్‌రావు, నాగమణి, పీడీ రామ్మోహన్‌గౌడ్, పీఈటీ సుగుణాకర్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తంచేశారు.

కొండా లక్ష్మణ్‌కు ఘన నివాళి



ధన్వాడ: మాజీ మంత్రి కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతిని పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ భక్తమార్కండేయ స్వామి ఆలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ మేరకు చేనేత సంఘం మండల అధ్యక్షుడు కెంచె బాల్‌రాజు మాట్లాడుతూ.. చేనేత కార్మికులకోసం ఎనలేని సేవలను చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, వీరేష్‌కుమార్, ఉదయభాను, బాలప్ప, వెంకట్రాములు, సురేందర్, నాగర్జున్, సుధాకర్, విజయ్‌కుమార్, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవ బాధ్యత



ఆత్మకూర్: సామాజిక సేవ ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ప్రిన్సిపాల్ డాక్టర్ మెర్సి వసంత, వైస్ ప్రిన్సిపాల్ రాధిక అన్నారు. గురువారం ఆత్మకూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వచ్ఛ్ భారత్‌లో భాగంగా పారిశుధ్య, సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని, ముళ్లపొదలు తొలగించారు. కార్యక్రమంలో అధ్యాపకులు షకీల్‌అహ్మద్, శ్రీనివాసులు, గోపాల్, వెంకటేశ్వర్‌రెడ్డి, లత, గిరిధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై సమీక్ష సమావేశం


మాట్లాడుతున్న తహసీల్దార్ సతీష్‌కుమార్

ఊట్కూరు: మండలంలోని రైతువేదిక భవనంలో గురువారం ఓటరు నమోదుపై బీఎల్‌ఓలతో తహసీల్దార్ సతీష్‌కుమార్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పటివరకు మండలంలో కొత్త ఓటర్ల చేరిక, పేర్లు, చిరునామా మార్పు, మృతిచెందినవారి ఓటరు తొలగింపు తదితర విషయాలపై బీఎల్‌ఓలతో చర్చించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. మండలంలో 51పోలింగ్ బూత్‌లు ఉన్నాయని, 42424 ఓటర్లు ఉన్నారని, వాటిలో కొత్త ఓటర్లుగా 1433మందిని చేర్పించినట్లు తెలిపారు. 32మంది మృతిచెందినవారు, 163మంది డబుల్ ఓటరులుగా గుర్తించి వారిని ఓటర్‌జాబితా నుంచి తొలగించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ వెంకటేష్, రాఘవేందర్‌రెడ్డి, వివిధగ్రామాల బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు


పార్టీలో చేరిన వారితో మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

కోస్గి: పట్టణంలోని 14వ వార్డుకు చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు గురువారం మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా మంత్రి వారికి కండువాలు వేసి పార్టీలో చేర్చుకున్నారు. చేరిన వారిలో ఇస్మాయిల్, నవాజ్, ఇర్ఫాన్, సద్దాం, అజ్జు, ముస్తాక్, నాగులపల్లి వెంకటయ్య, సాయిలు, రాములు, శ్రీనివాస్, జహీర్ ఉన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ శాసం రామకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ భీంరెడ్డి, పార్టీ అధ్యక్షుడు మ్యాకల రాజేష్, వెంకట్, నర్సింహులు, కోడిగంటి హరి, బుగ్గప్ప పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని రాస్తారోకో



మక్తల్‌లో రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మక్తల్: రానున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు నాగేష్, వెంకటయ్య మాట్లాడారు.. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో వర్గీకరణ బిల్లు తీసుకొస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు బోడితేజ, వెంకటేష్, భీమేష్, రాములు, రవి, శివరాజ్, అరుణ్, బాల్‌రాం, అంజప్ప తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో చేపట్టారు. ఈ మేరకు దండోరా నాయకుడు నగేష్ మాదిగ మాట్లాడుతూ.. రిలే దీక్షల్లో భాగంగా రాస్తారోకో చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఆనంద్, ఈదప్ప, జీకే వెంకటప్ప, ఈరప్ప, బస్సప్ప, నర్సప్ప, వెంకటప్ప, బాబు, గోవింద్, లచ్చప్ప, ఏర్పుల బాబు, హన్మంతు నారాయణ పాల్గొన్నారు.

మరికల్: కేంద్ర ప్రభుత్వం ఎస్సీవర్గీకరణ బిల్లును అమలు చేసి తమకు న్యాయం చేయాలని ఎంపీటీసీ గోపాల్, టీఎమ్మార్పీఎస్ నాయకులు రామస్వామి, మాసన్న, శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ.. దశాబ్దాల నుంచి ఎస్సీ వర్గీకరణకోసం ఉద్యమిస్తున్న ఈ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ఇందుకోసం ఎన్నో పోరాటాలు చేస్తున్న తమను చిన్నచూపు చూస్తే గుణపాఠం చెప్పే సమయం వస్తుందన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి


పేటలో డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టిన మధ్యాహ్నభోజన కార్మికులు

నారాయణపేట: తొమ్మిదినెలలుగా పెండింగ్‌లో ఉన్నవంట ఏజెన్సీల బిల్లులు మంజూరు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్రామారెడ్డి, జిల్లా కార్యదర్శి బాల్‌రాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.. మధ్యాహ్నభోజన కార్మికులు అప్పుచేసి వడ్డిస్తున్నప్పటికీ ఎందుకు బిల్లులు చెల్లించడంలేదంటూ ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా రూ.2వేల వేతనం పెంచుతున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించిన ఇంత వరకు అమలుకు నోచుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీఈఓ కార్యాలయంలో అధికారికి అందజేశారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు పద్మమ్మ, గోవిందమ్మ, లలిత పాల్గొన్నారు.

మక్తల్: మధ్యాహ్నభోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని గురువారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో ధర్నా చేశారు. ఈ మేరకు ఇఫ్ట్యూ జిల్లా అధ్యక్షుడు కిరణ్ మాట్లాడుతూ.. కార్మికులకు సకాలంలో బిల్లులను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పద్మమ్మ, వెంకటమ్మ, లక్ష్మి, వెంకటమ్మ, జ్యోతి, రాజమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: మధ్యాహ్నభోజన కార్మికుల సమ్మె స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట కొనసాగుతుంది. గతవారం రోజులుగా సమ్మెచేస్తున్న అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో నిర్వాహకులు ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. గురువారం ప్రగతిశీల మధ్యాహ్నభోజన వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నర్సింహ, ప్రజాసంఘాల నాయకులు అంజి, భాగ్యమ్మ మద్దతు తెలిపారు. వెంటనే ప్రభుత్వం వంట ఏజెన్సీలకు బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు హర్షణీయం

దామరగిద్ద: బీజేపీ ప్రభుత్వం మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఆమోదం తెలపడం సంతోషనీయమని మండల అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అశోక్ గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

ప్రపంచ శాంతి ర్యాలీ



మక్తల్: మానవత్వానికి మించిన ఆస్తిలేదని, ప్రజలందరూ శాంతి మార్గంలో పయనించాలని తహసీల్దార్ సువర్ణరాజు అన్నారు. గురువారం ప్రపంచ శాంతి ర్యాలీ దినోత్సవం సందర్భంగా తగ్గప్ వార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో మక్తల్ మినీస్టేడియం గ్రౌండ్ నుంచి పురవీధుల గుండా విద్యార్థుల చేత జాతీయ జెండాలను పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో విశ్రాంతి పీఈటీ గోపాలం, అంబ్రేస్, రమేష్ పాల్గొన్నారు.

'స్వచ్ఛతా హీ సేవా'లో భాగస్వాములు కావాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం

కోస్గి: గ్రామీణస్థాయి నుంచి ప్రతి ఇళ్లు, వాడ, పల్లె స్వచ్ఛతగా ఉండాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఏపీఎం గోపాల్ సూచించారు. ఈ మేరకు గురువారం స్థానిక మండల మహిళ సమాఖ్యభవనంలో మండల వికలాంగుల మహాసభ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం స్వచ్ఛగ్రామాల ఏర్పాటే లక్ష్యంగా అమలు చేస్తున్న నూతన పథకం'స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవ విధివిధానాలు సమగ్రంగా వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సక్రమంగా నిర్వహించేందుకు సమిష్టి సహకారంతో కలిసి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో సీసీలు సందప్ప, కిష్టప్ప, మొగులమ్మతోపాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన వికలాంగులు పాల్గొన్నారు.

ఘనంగా బలరామ జయంతి



కోస్గి: భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో గురువారం బలరామ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ శివారులోని పాతర్లగడ్డ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో పలు గ్రామాల రైతులతో కలిసి జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, కార్యదర్శి సురేష్‌గౌడ్, నాయకులు వెంకట్‌రెడ్డి, అల్లం శ్రీశైలం, వెంకట్ రాములు, దేవయ్య పాల్గొన్నారు.



దామరగిద్ద: పేట -కోడంగల్ ఎత్తిపోతల ద్వారా సాగునీటిని అందించేందుకు తీసుకొచ్చిన జీఓ 69ను అమలు చేయాలని బీకేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కావలి మొగులప్ప అన్నారు. గురువారం బీకేఎస్ సంఘాల ఆధ్వర్యంలో బలరామ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు వారు మాట్లాడారు.. ప్రభుత్వం ధరణి పోర్టల్ ద్వారా తలెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో బస్సప్ప, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న ఆర్‌బీఐ అధికారులు

నారాయణపేట: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో గురువారం సింగారం చౌరస్తాలో స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్‌లో లీడ్ బ్యాంక్ ఎల్‌డీఎం విజయ్‌కుమార్ అధ్యక్షతన ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు, మహిళలు, యువకులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు.. ఆర్‌బీఐ మేనేజర్ దెబోజిత్ బర్వా మాట్లాడుతూ.. సైబర్ నేరాలపై ఫోన్‌కి సైబర్ నేరగాళ్లు ఫోన్‌చేసి ఓటీపీ, ఏటీఎం పిన్‌నంబర్ తదితర వ్యక్తిగత సమాచార వివరాలు అడిగితే ఇవ్వొద్దన్నారు. అదేవిధంగా ఆర్‌బీఐ అసిస్టెంట్ మేనేజర్ కలిముద్దీన్, సిద్ధార్థ మాట్లాడుతూ.. డబ్బును ఏవిధంగా అవసరాన్ని బట్టి వాడుకోవాలో వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

గణనాథుడికి ప్రత్యేక పూజలు


పేటలో పాతబస్టాండ్ ఏరియాలో హారతి ఇస్తున్న మహిళలు..

నారాయణపేట రూరల్ : చవితి నాడు ప్రతిష్ఠించిన గణనాథుడికి నాల్గోరోజు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాలతోపాటు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మండపాల్లో కొలువుదీరిన గణనాథులకు అర్చకుల మంత్రోచ్చరణల మధ్య ఆయా వాడలకు చెందిన దంపతులు పూజలుచేసి ప్రసాద వితరణ చేపట్టారు. సింగారంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద అన్నదానం చేశారు.

ఊట్కూరు: మండలంలోని పగిడిమారిలో గురువారం నవరాత్రి సందర్భంగా బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు జలందర్‌రెడ్డి వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో రమేష్, కోటకొండ అశోక్, భీంరెడ్డి, భాస్కర్, నర్సింహ, చింటు, వెంకట్‌రెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: పట్టణంలోని ఎనిమిదో వార్డులో గురువారం నవరాత్రి సందర్భంగా అక్షర, స్కాలర్, రెడియంట్ పాఠశాలల విద్యార్థులు ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో వినాయక యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


ఊట్కూర్‌లో..


మక్తల్‌లో..

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం


ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

మక్తల్: మహిళల దశాబ్దాల కల నెరవేర్చిన ప్రధాని మోదీకి దేశ మహిళలు రుణపడి ఉంటారని ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కర్నిస్వామి అన్నారు. గురువారం పట్టణంలోని మోదీ చిత్రపటానికి క్షీరాభీషేకం నిర్వహించారు. ఈమేరకు వారు మాట్లాడుతూ.. మహిళలకు చట్టసభలో రిజర్వేషన్‌లు కల్పించే బిల్లును ఆమోదించిన ప్రధాని మోదీకి ధన్యావాదలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కర్నెలక్ష్మి, కౌసల్య, ప్రసన్నరెడ్డి, ఎంపీటీసీ తిమ్మప్ప, బీజేపీ నాయకులు నర్సింహారెడ్డి, సత్యప్ప, రాజశేఖర్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, శ్రీను, అశోక్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె


మక్తల్‌లో మోకాళ్లపై నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

నారాయణపేట: అంగన్‌వాడీలకు కనీసవేతనం రూ.26 వేలు ప్రభుత్వం ద్వారా ఇప్పించి మిగిలిన రాష్ట్రాలతో పోల్చాలని మంత్రి సత్యవతి రాథోడ్‌ను అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్రామరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ పార్కు వద్ద అంగన్‌వాడీలు, ఆయాలు చేపట్టిన సమ్మె 11వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.. తెలంగాణలో ధనిక రాష్ట్రంలో అతి తక్కువ వేతనమిస్తూ శ్రమదోపిడి చేస్తున్న అంగన్‌వాడీలకు శ్రమ దోపిడి చేస్తున్నారన్నారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారమయ్యేదాక ఈ సమ్మెకొనసాగుతుందన్నారు. అదేవిధంగా కోటకొండ సర్పంచ్ జయ తమ మద్దతు పలికింది. ఈ సమ్మెలో ఆయా మండలాల అంగన్‌వాడీలు, ఆయాలు పాల్గొన్నారు.

మక్తల్: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట మోకాళ్లపై నిరసన చేపట్టారు. ఈ మేరకు మండల కన్వీనర్ గోవింద్‌రాజ్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీలు తమ డిమాండ్ల సాధనకోసం గత 11రోజులుగా సమ్మెచేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని, కనీస వేతనం రూ. 26 వేలు అందించాలని, సమ్మెనోటీస్‌లో ఇచ్చిన 23రకాల డిమాండ్లను పరిష్కరించాలన్నారు. డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామని అంగన్‌వాడీలు అన్నారు. కార్యక్రమంలో నర్సింహ, మండల కన్వీనర్ గోవింద్‌రాజు, శ్రీహరి, ఏఐటీయూసీ నర్సింహ, విజయలక్ష్మి, జమున, రాధిక, శ్రీలత, అంబిక, జయమ్మ, కవిత, లక్ష్మి, సుకన్య, సునీత, సురేఖ, మల్లమ్మ, భాగ్యమ్మ, లింగమ్మ, వెంకటమ్మ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.


నారాయణపేటలో..

స్వచ్ఛ గ్రామానికి కృషి చేయాలి

పెబ్బేరు రూరల్: గ్రామంలో స్వచ్ఛతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ వినీలారాణి కోరారు. గురువారం ఆమె శ్రీరంగాపురం మండల కేంద్రంలోని స్వయం సహాయక సంఘాలు, మహిళలు, వీఓలతో కలిసి స్వచ్ఛత సమ్మేళన గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకొని, స్వచ్ఛ గ్రామంగా మారేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఇంటి వద్దనే తడి, పొడి చెత్త వేరు చేసి పంచాయతీ ట్రాక్టర్‌కి అందించి సహకరించాలని సూచించారు. అనంతరం గ్రామంలోని మహిళలతో కలిసి శ్రమదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రసన్నకుమారి, ఏపీఓ గట్టయ్య, కార్యదర్శి నందకిషోర్, నాగరాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలను మోసం చేయడానికే మహిళా బిల్లు

మదనాపురం: బీజేపీ ప్రభుత్వం మహిళా బిల్లుతో మరోసారి దేశ ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో సీపీఎం రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న మతోన్మాద బీజేపీ తెచ్చిన బిల్లు ఆమోదం పొందిన అమలు కావడం దశాబ్ద కాలం సమయం పడుతుందన్నారు. లౌకిక వాదాన్ని రాజ్యాంగంలో లేకుండా చట్ట సవరణ చేసిందని, ఇలాంటి చర్యల్ని ప్రజాస్వామ్యవాదులంతా వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్తులో మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజల్ని సమీకరించి ఉద్యమాలు నిర్మిస్తానని ఆయన హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు రెండు పర్యాయాలు అధికారం ఇస్తే చేసింది ఏమి లేదని మండి పడ్డారు. కార్యక్రమంలో రాజు, మండ్ల రాజు, చిన్న ఖాజా పాల్గొన్నారు.

'ఉపాధిహామీ'లో అక్రమాలకు చోటు లేదు


వివరాలు తెలుసుకుంటున్న డీఆర్‌డీఓ నర్సింహులు

మదనాపురం: గ్రామీణ ప్రాంతాల్లోని పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు తావు లేదని, సిబ్బందితో పాటు క్షేత్రస్థాయిలో పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్లు బాధ్యతగా పనిచేయాలని డీఆర్డీఓ నర్సింహులు సూచించారు. గురువారం మదనాపురం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జూన్ 1, 2022 నుంచి ఆగస్టు 31, 2023 వరకు రూ.5.84కోట్లు ఉపాధి హామీ పథకం ద్వారా ఖర్చు చేశారు. వీటిపై సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించి, గ్రామాల వారీగా కూలీల వివరాలను పని వివరాలను సభలో వివరించారు. కొంతమంది విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో పద్ధతి మార్చుకోకుంటే విధుల నుంచి తొలగిస్తామని పరోక్షంగా హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీడీ సుల్తాన్, ఏపీఓ రహీం, అంబుడ్స్‌పర్సన్ నారాయణరెడ్డి, ఎంపీడీసో నాగేంద్రం, ఎస్ఆర్పీ కొండలు తదితరులు పాల్గొన్నారు.